క్లుప్తంగా

అంబేద్కర్ జయంతి


జెండా ఎగురవేస్తున్న ఎస్సై విక్రమ్

తానూరు: మండలంలోని దాగాం గ్రామంలో మంగళవారం అంబేద్కర్ 132వ జయంతి నిర్వహించారు. ముందుగా సర్పంచ్ సావిత్రి బాయి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సై విక్రమ్ పంచరంగి జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ చిత్రపటంతో గ్రామంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సాయినాథ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ నేతల అరెస్టు

ఖానాపూర్: నిరుద్యోగుల తరఫున పోరాడుతున్న వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిలను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ లోకిని రాము అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయకుండా మంగళవారం పోలీసులు స్థానిక నాయకులను హౌజ్ అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు బలగం రవీందర్, పట్టణ అధ్యక్షుడు పానగంటి నరేష్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు రైస్ బేగ్, ఆత్రం భీంరావు, ఎగుర్ల మహేశ్ ఉన్నారు.

పలువురి చేరిక

ఖానాపూర్: మండలంలోని దిలావార్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం వైఎస్సార్‌టీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ముజాహిద్, జునద్, తబ్రేజ్, ఇమ్రాన్, సాహిద్, సన్ని, నవీన్, శివాజీ, గబ్బర్, షోయల్‌కు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ లోకిని రాము కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు రైస్‌బేగ్ తదితరులున్నారు.

'రేవంత్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయండి'

భైంసాటౌన్: ఆదిలాబాద్‌లో ఈనెల 26న రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు సిందే ఆనంద్‌రావు పటేల్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బుధవారం సాయంత్రం జరిగే కార్నర్ మీటింగ్‌కు పార్టీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు.
సారంగాపూర్: ఆదిలాబాద్‌లో రేవంత్‌రెడ్డి పాల్గొనే సభను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ఓ ప్రకటనలో కోరారు.

ఉపాధి పనులు పరిశీలన

ముధోల్: మండలకేంద్రంతోపాటు తరోడా, పిప్రి గ్రామాల్లో మంగళవారం ఉపాధిహామీ పనులను ఎంపీడీవో సురేశ్‌బాబు పరిశీలించారు. అనంతరం విఠోలి గ్రామంలో నర్సరీ, చెరువు పూడికతీత పనులు సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. వారి వెంట సర్పంచ్ శ్వేత రవికిరణ్ గౌడ, ఎంపీటీసీ దేవోజీ భూమేశ్, ఏపీవో శిరీష తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

భైంసాటౌన్: పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రవేశపరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాత బలవంత్‌రావ్ పాటిల్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందించారు. డాక్టర్ దామోదర్‌రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ ఉన్నారు.

సర్కిల్ కార్యాలయం ఏర్పాటుకు స్థలం పరిశీలన


స్థలం పరిశీలిస్తున్న ఏఎస్పీ కాంతిలాల్

ముధోల్: నియోజకవర్గంలో సీఐ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు కోసం మంగళవారం మండల కేంద్రంలో స్థలాన్ని భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ పరిశీలించారు. ఇటీవల కంటి ఆస్పత్రి ఉన్న ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు సీఐ కార్యాలయం కోసం కేటాయించారు. ఈ స్థలాన్ని ఏఎస్పీ పరిశీలించి సీఐ వినోద్‌రెడ్డితో కలిసి వివరాలు సేకరించారు.

టెక్నాలజీ సాయంతో ఫోన్ అప్పగింత

నిర్మల్‌టౌన్: ఫోన్ పోగొట్టుకున్న యువకుడికి టెక్నాలజీ సాయంతో తిరిగి అప్పగించినట్లు పట్టణ సీఐ మల్లేశ్‌తెలిపారు. దిలావర్‌పూర్ మండలం కాల్వ గ్రామానికి చెందిన ముత్యం ఐదు రోజుల కిందట పట్టణంలోని గాంధీ కూరగాయల మార్కెట్‌లో ఫోన్ పోగొట్టుకున్నాడు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కొత్తగా వచ్చిన సీఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి భైంసా పట్టణానికి చెందిన యువకుడికి దొరికినట్లు కనిపెట్టారు. మంగళవారం ఫోన్‌ను రికవరీ చేసి ముత్యంకు అప్పగించారు. ఫోన్ పోతే ఆలస్యం చేయకుండా ఫిర్యాదు చేయాలని సీఐ సూచించారు.

సమస్యల వలయంలో కాలనీలు

- చెత్త, పిచ్చిమొక్కలకు నిలయంగా ఖాళీస్థలాలు
- ప్రమాదకరంగా విద్యుత్ తీగలు
- ఆదర్శనగర్, రాంనగర్‌లో కనీస సౌకర్యాలు కరువు
- మున్సిపాలిటీలో ప్రజలకు ఇబ్బందులు
- చోద్యం చూస్తున్న అధికారులు


కాలనీలో కరువైన సీసీ రోడ్డు


రాంనగర్‌లో మురికి కాలువలో నిలిచిన చెత్త

నిర్మల్‌టౌన్: మున్సిపాలిటీలోని పలు కాలనీలు సమస్యలకు నిలయంగా మారాయి. ఖాళీస్థలాల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడం, ఇష్టానుసారంగా చెత్తాచెదారం పడేయంతో శుభ్రత కరువైంది. దీంతో వీధుల్లో పందులు, పశువుల సంచారం పెరిగింది. దోమలు వ్యాప్తి చెందడంతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

ఆదర్శనగర్ కాలనీలో..
మున్సిపాలిటీలోని 15వ వార్డు పరిధిలోని ఆదర్శనగర్ కాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. చాలా వీధుల్లో సీసీ రోడ్లు లేవు. కొన్నిచోట్ల సీసీ రోడ్లు ఉన్నా.. కంకర తేలి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. డ్రెయినేజీలు లేకపోవడంతో రోడ్లపైనే మురికి నీరు పారుతుంది. సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు.

సమస్యలు పరిష్కరించండి



ప్రజలు ఇబ్బంది పడకుండా ఆదర్శనగర్, రాంనగర్ కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలి. కందకాలు అపరిశుభ్రంగా మారడంతో దోమల వ్యాప్తి చెందుతున్నాయి. విద్యుత్ తీగలు కిందకు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. వెంటనే అధికారులు తీగలను సరి చేయించాలి.
– బానాల రాజేందర్, ఆదర్శనగర్

మున్సిపల్ నుంచి సహకారం లేదు

మున్సిపల్ నుండి ఎటువంటి సహకారం లేదు. నేను ప్రతి పక్ష పార్టీకి చెందిన కౌన్సిలర్ కావడంతో మున్సిపల్ చైర్మన్ కాలనీకి నిధులు మంజూరు చేస్తలేదు. రాంనగర్ కాలనీకి వచ్చే నిధులను కూడా ఇతర కాలనీలకు బదిలీ చేస్తున్నాడు. దీంతో రాంనగర్‌కాలనీలో అభివృద్ధి జరగడం లేదు.
– తారకవాణి, రాంనగర్‌కాలనీ, 16వ వార్డు కౌన్సిలర్

అందుబాటులోకి రాని 15వ వార్డు కౌన్సిలర్..
ఈ సమస్యలపై వివరణ కోరేందుకు ఆదర్శనగర్ కౌన్సిలర్ రమ్యవిజయ్‌ని 'సాక్షి' సంప్రదించినా అందుబాటులోకి రాలేదు.

రాంనగర్ కాలనీలో..
16వ వార్డులోని రాంనగర్ కాలనీలోని కందకాలు చెత్తాచెదరంతో నిండిపోయాయి. దీంతో వచ్చే దుర్గంధంతో చుట్టుపక్కల ఇళ్ల వారు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ అధికారులు మురికి కాలువలు శుభ్రం చేయించడం లేదు. తాగునీరు రాక పక్క వీధుల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీసీ రోడ్లు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ తీగలు వేలాడుతుండటంతో ప్రమాదం పొంచి ఉంది.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రేఖానాయక్
- ఊరూరా బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరణ

ఖానాపూర్: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు మైదానంలో నిర్వహించిన పార్టీ నియోజకవర్గ ప్లీనరీకి హాజరై మాట్లాడారు. టీఆర్‌ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలకు వివరించారు. సమావేశానికి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా వేదికపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో వేదికపై 17 తీర్మానాలు ప్రవేశపెట్టి నాయకులు ఆమోదించారు. అంతకుముందు పట్టణంతో పాటు గ్రామాల్లో నాయకులు పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు అంకం రాజేందర్, పుప్పాల శంకర్, బుచ్చన్న, శ్రీరాంనాయక్, రాము నాయక్, మోహిద్, వెంకాగౌడ్, రాజగంగన్న, చరణ్, పరిమి సురేష్, కిషన్, చంద్రశేఖర్, శ్రీనివాస్, రమేశ్‌రావు, సతీశ్, ప్రసాద్, కేహెచ్‌ఖాన్, వెంకట్రావు, భరత్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి, రాయపూర్ కాండ్లీ, పుస్పూర్, బామ్నికే, గడ్‌చాంద, ధర్మోర, లోకేశ్వరం, రాజూర తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాను ఆ పార్టీ మండల కన్వీనర్ శ్యాంసుందర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో భోజన్న, శ్రీధర్, చిన్నారావు, కపిల్, లక్ష్మణ్‌రావు, రత్నాకర్‌రావు, వెంకట్‌రావు, దిగంబర్, బండి ప్రశాంత్, రవిరావు, భోజారెడ్డి సుధాకర్, ప్రశాంత్, భోజారెడ్డి ఉన్నారు.

తానూరు: మండలంలోని దాగాం, వడ్గాం, ఉమ్రి(కే) గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు తమ పార్టీ జెండా ఆవిష్కరించారు. సాయినాథ్, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌రావ్ పటేల్, మారుతి, మాధవ్‌రావ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


ఖానాపూర్‌లో ప్లీనరీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

లక్ష్మణచాంద: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాను ఆ పార్టీ గ్రామాధ్యక్షులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, జెడ్పీటీసీ రాజేశ్వర్, మండలాధ్యక్షుడు క్రిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలవ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్(జి)లో గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర్ పార్టీ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ రాంరెడ్డి, జెడ్పీటీసీ చిన్నరామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, కొంద్ర రమేశ్, ఫని, అభిత్‌ఖాన్, మజర్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు పార్టీ జెండా ఆవిష్కరించారు. కుంటాలలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్ పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ దత్తాద్రి, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, తూర్పాటి వెంకటేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్/సోన్: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ జెండాలను అధ్యక్షులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు ఉన్నారు.


లక్ష్మణచాంద: తిర్పెల్లిలో జెండావిష్కరణలో నేతలు


తానూరు: దాగాం గ్రామంలో వేడుకలు

సారంగపూర్: మండలంలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు పార్టీ జెండా ఎగురవేశారు. పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఆశ్రితారెడ్డి, తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ జెండాను ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఐలయ్యయాదవ్ ఎగురవేశారు. ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ రాజునాయక్, రాజు తదితరులు ఉన్నారు.

ముధోల్: మండలకేంద్రంతోపాటు చించాల, బోరిగాం, ఆష్టా తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్ మగ్దుం, తదితరులు ఉన్నారు.

చెరువు మట్టితో భూసారం పెంపు

లోకేశ్వరం: చెరువుమట్టిని పొలాల్లో వేసుకుంటే భూసారం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చని అరణ్య శాశ్వత వ్యవసాయ సంస్థ నిర్మల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సుమన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో పెద్దచెరువులో అరణ్య శాశ్వత వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో మన ఊరు–మన చెరువు–మన మట్టి సంకల్పంతో జల పునరుజ్జీవన పథకం కింద రైతుల భాగస్వామ్యంతో మట్టి తరలింపు కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శైలజ, ఉపసర్పంచ్ సురేందర్, వీడీసీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వీడీసీ సభ్యులు చిన్నయ్య, శ్రీధర్‌రెడ్డి, నల్లా శ్రీనివాస్‌రెడ్డి, గంగమల్లు, అన్వేశ్, గోపి తదితరులు ఉన్నారు.


మట్టి తరలింపు పనులను ప్రారంభిస్తున్న సుమన్

నేడు బీజేపీ మోర్చా సమావేశం

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో బుధవారం ఓబీసీ మోర్చా, దళిత మోర్చాల జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించనున్నట్లు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పార్టీ మోర్చాల సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమాదేవి, రాజేశ్వర్‌రెడ్డితో పాటు మోర్చాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు హాజరవుతారన్నారు.

'ఇంటింటికీ సీపీఐ' ప్రారంభం

నిర్మల్‌టౌన్: పట్టణంలోని వైఎస్సార్ కాలనీలో మంగళవారం ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవెన శంకర్ హాజరయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు కరపత్రాల రూపంలో వివరించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విలాస్, కార్యవర్గ సభ్యులు ఎస్ఎన్ రెడ్డి, రమేశ్, లక్ష్మణ్, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు ఆర్టీసీ సేవలు

లోకేశ్వరం: ప్రజలకు చెంతకు ఆర్టీసీ సేవలు అందించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆర్మూర్ డిపో మేనేజర్ కవిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో ప్రజల వద్దకు ఆర్టీసీలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులకు, దివ్యాంగులకు రాయితీపై బస్‌పాసులు అందిస్తున్నామని.. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కండక్టర్ శ్రీనివాస్, హనుమాన్, దాస్, హుస్సేన్, శంకర్, రాములు, భూమన్న, రమేశ్‌రెడ్డి, సుదర్శన్, మురళీధర్, ఎంపీటీసీ జయసాగర్, ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎల్‌ఓసీ అందజేత
భైంసారూరల్: కుభీర్ మండలం పాంగ్రా గ్రామానికి చెందిన దిగంబర్‌పటేల్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి కుటుంబపరిస్థితి సర్పంచ్ గణేశ్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో చర్చించాడు. ఆసుపత్రి ఖర్చులకు ఎమ్మెల్యే రూ.లక్ష ఎల్‌ఓసీ అందించారు. మంగళవారం గణేశ్ హైదరా బా ద్‌లో బాధిత కుటుంబీకులకు ఎల్‌వోసీ అందజేశారు.

ఆదిశంకరాచార్యుల జయంతి
నిర్మల్‌ఖిల్లా: జిల్లాకేంద్రంలోని బైల్‌బజార్ సమీపంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదిశంకరాచార్యుల జయంతి నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి, విశ్వబ్రాహ్మణ సంఘ పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి
ఖానాపూర్: ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీజేపీ నాయకులు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. మంగళవారం మండలంలోని బాదనకుర్తి గ్రామంలో కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వారి వెంట బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల ఉపేందర్, శ్రీధర్, గోపాల్‌రెడ్డి, సురేందర్, రవి, రాజు, హరీశ్, సురేశ్ తదితరులున్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి
లక్ష్మణచాంద: రోగాల బారిన పడకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మండల ఆరోగ్య కార్యకర్త శివకృష్ణగౌడ్ అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ఆయన మండలంలోని పార్‌పెల్లిలో పలువురి నుంచి రక్తనమూనాలు సేకరించారు.

ఆలయ వార్షికోత్సవం
లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు అనంతరం కల్యాణం, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు బిట్లింగ్ నారాయణ, సభ్యులు బిట్లింగ్ శ్రీనివాస్, రాము, శ్రీనివాస్, లక్ష్మినారాయణ, రాజేశ్వర్ పాల్గొన్నారు.
సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం ప్రారంభమైంది.

అటెన్షన్ ప్లీజ్..



వడ్లు ఆరబెట్టేదెలా..

ఖానాపూర్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ధాన్యం ఆరబెట్టేందుకు వచ్చిన రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. ధాన్యం ఆరబెట్టే ప్లాట్‌ఫాంలపై మట్టి కుప్పలు, చెత్తాచెదారం ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్ కమిటీ అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్లాట్‌ఫాంలను శుభ్రం చేయించాలని రైతులు కోరుతున్నారు.
ప్రశ్నించాల్సిన అధికారి: మైలారపు భూమన్న, మార్కెట్ కమిటీ కార్యదర్శి,
ఫోన్: 73307 33452

ఈదురుగాలులకు నిలిచిన విద్యుత్ సరఫరా

- వారంరోజులుగా ఎండుతున్న పంటలు
- పునరుద్ధరించని విద్యుత్ అధికారులు
- రైతులే చెట్లకొమ్మలు తొలగించుకుంటున్న వైనం

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీ గోదావరి తీరంలో వారం రోజుల కిందట చెట్ల కొమ్మలు విరిగిపడి త్రీఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట చేతికందే సమయంలో విద్యుత్ సౌకర్యం లేక ఎండిపోతుందన్నారు. దీంతో మంగళవారం రైతులే అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేశారు. వంద ఎకరాల్లో వరి పంట ఎండుతుందని.. అధికారులు మరమ్మతులు చేపట్టకుంటే ఆందోళనలు చేపడుతామని రైతులు గుమ్ముల లక్ష్మణ్, ముల్తాన్ సాయన్న, జోగు రాజేశ్వర్ హెచ్చరించారు.


గాలివానకు పడిన కొమ్మలు నరికివేస్తున్న రైతులు

ఆపదలో ఆదుకున్న గ్రామస్తులు

లక్ష్మణచాంద: అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిని ఆదుకొని పెద్ద మనసు చాటుకున్నారు మండలంలోని చామన్‌పెల్లి వాసులు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని చామన్‌పెల్లికి చెందిన కుంటల అక్షయ(17) అనే యువతికి మూడు రోజులుగా తీవ్ర జ్వరం ఉండటంతో తల్లిదండ్రులు నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గాయని వెంటనే అందించాలన్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ గంగాధర్, బొమ్మెన రాజేందర్ రక్తదానం చేశారు. ప్లేట్‌లెట్స్ ఎక్కించడంతో యువతి కోలుకుంటుందని వైద్యులు తెలిపారు.



'రాబోయే ఎన్నికల్లో బీజేపీదే విజయం'

భైంసాటౌన్: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి అల్జాపూర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సాయంత్రం భైంసాలోని డాక్టర్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయిందని.. అన్ని అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షురాలు పి.రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ అధికారమే లక్ష్యంగా పని చేసేందుకు నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు భోస్లే మోహన్‌రావ్‌పటేల్, అసెంబ్లీ కన్వీనర్ సాయినాథ్, కపిల్‌సిందే, రవిపాండే, నారాయణ్‌రెడ్డి తదితరులున్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్, పక్కన రమాదేవి

వీవోఏల సమ్మె

లోకేశ్వరం: తమ సమస్యలు పరిష్కరించాలని వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. మండలకేంద్రంలో సమ్మెకు మంగళవారం జెడ్పీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ మద్దతు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, భోజన్న, శ్యాంసుందర్, నాగారావు, ప్రశాంత్, సాగర్ పాల్గొన్నారు.
లక్ష్మణచాంద: మండల కేంద్రంలో వీవోఏల సమ్మెకు సమ్మెకు సీఐటీయూ నాయకులు మద్దతు ప్రకటించారు. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.
ఖానాపూర్: ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె శిబిరం వద్దకు వచ్చిన ఎమ్మెల్యే రేఖానాయక్‌కు వీవోఏలు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. లావణ్య, గంగాధర్, రవీందర్, అపర్ణ ఉన్నారు.
కుంటాల: మండల కేంద్రంలో వీవోఏలు కళ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. కల్లూరుకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు వీరి సమ్మెకు మద్దతు తెలిపారు. సంఘం కన్వీనర్ బక్కి మహేష్, ఉపాధ్యక్షురాలు హసీన, కార్యదర్శి గౌతమ్, గజ్జారాం తదితరులు పాల్గొన్నారు.
సారంగపూర్: మండలకేంద్రంలో వీవోఏలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. వీరికి బీజేపీ నాయకులు సామల వీరయ్య, కరిపె విలాస్, బీజేపీ శ్రేణులు సంఘీభావం తెలిపారు.
దస్తురాబాద్: మండల కేంద్రంలో వీవోఏల సమ్మెకు ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. దీంతో రోడ్లపై వరద చేరడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ కార్యాలయం ముందున్న రోడ్డుపై నీరు నిలువడంతో ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి నెలకొంది.
– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

అవగాహన
కడెం: ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా ల పథకాలపై మూడు రో జుల పాటు జరిగే అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీడీవో వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఎస్‌బీఎం, సెర్ప్, సఖి, ఈజీఎస్‌పై మధుమిత, అబుజార్ అవగాహన కల్పించారు.